## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, జూలై 3 : పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ నాయకుడు హరిశంకర్‌నాయుడి కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన తండ్రి తోకల బాలస్వామి అనారోగ్యంతో మృతిచెందగా నిరంజన్‌రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ఉద్యమ నాయకులు



ఆలయ ప్రాంగణంలో బీఆర్ఎస్వీ నాయకులు

అలంపూర్, జూలై 3: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలను బుధవారం బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగబాబు, బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్ గౌడ్, బీఆర్ఎస్వీ జోగుళాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య దర్శించుకున్నారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆవీర్వచనం పలికారు. వారివెంట దేవేందర్, సుదర్శన్, విద్యాసాగర్, మద్దిలేటి ఉన్నారు.

## కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండ

- రూ.2లక్షల బీమా చెక్కును అందజేసినప్రజాప్రతినిధులు



మృతుడి భార్యకు రూ.2లక్షల బీమా చెక్కును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

గద్వాల రూరల్, జూలై 3 : ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తల కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎంపీపీ ప్రతాప్ గౌడ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ అన్నారు. మండలంలోని ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గువ్వల రాముడు ఇటివలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా అతడికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.2లక్షలు బీమా చెక్కు మంజూరైంది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ, ఉమ్మడి జిల్లా డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేశ్‌నాయుడుతో కలిసి బుధవారం మృతుడి ఇంటికి వెళ్లి అతడి భార్య (నామిని) సుజాతకు రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి పార్టీ అండగా ఉండాలనే ఉద్దేశంతో రూ.2లక్షల మంజూరు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, బీచుపల్లి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'మొక్కలను బాధ్యతగా పెంచాలి'



మొక్కలు నాటుతున్న అధికారులు

మానవపాడు, జూలై 3: మొక్కలు నాటడమే కాకుండా వాటిన బాధ్యతగా పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆంజనేయరెడ్డి పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. బుధవారం మండలంలోని బోరవెల్లిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్నటువంటి నర్సరీలో మొక్కల పెంపకం చేపట్టారని ఇంటి దగ్గర, ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతిచోట, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించాలన్నారు. అడిగిన వారందరికీ మొక్కలు అందజేయాలన్నారు. నాటిన ప్రతిమొక్కకు నీల్లు పోసి బాధ్యతగా పెంచాలన్నారు. మొక్కల పెంపకంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

**టేకు మొక్కలు నాటిన అధికారులు**

పెబ్బేరు, జూలై 3 : హరితహారంలో భాగంగా శ్రీరంగాపురం మండలం శేరిపల్లిలో బుధవారం అధికారులు టేకు మొక్కలు నాటారు. స్థానిక రైతు కాశన్నకు చెందిన మామిడి తోటలో గట్టు చుట్టూ వెయ్యి మొక్కలు నాటినట్లు ఎంపీడీవో రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నిశిత, ఎంపీవో రాజు పాల్గొన్నారు.

**మొక్కలే జీవనాధారం**

అయిజ రూరల్, జూలై 3: మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని ఎంపీడీవో వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సంకాపురం విజయరాయ ఆలయ ప్రాగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాలుగు మొక్కలు నాటి పెంచి పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో లాల్‌నాయక్, టీఏ అశోక్, సీనియర్ మేటీ నాగరాజు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే గ్రామాలాభివృద్ధి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి - ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం

ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని బహూకరించి సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

మల్దకల్, జూలై 3 : కేసీఆర్ ప్రభుత్వంలో గద్వాల నియోజకవర్గంతోపాటు అన్ని మండలాలు, గ్రామాలు అందరి సహకారంతో అభివృద్ధి చెందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల హాజరై మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటు పనులు చేసినందుకే మళ్లీ ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారన్నారు. మనం చేసిన పనులు గ్రామాల్లో ప్రజలకు వివరించి మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని చెప్పారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, వైస్‌ఎంపీపీ పెద్దవీరన్న, పీఏసీసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి, గట్టు ఎంపీపీ రాజారెడ్డి, విజయ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామన్‌గౌడ్, నాయకులు సత్యారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విక్రసింహారెడ్డి, చక్రరెడ్డి, అజయ్, తూంకృష్ణారెడ్డి, నరేందర్, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సవారన్న, నాయకిమధు, పరశురాముడు, తిమ్మరాజు, ప్రభాకర్, భాస్కర్‌గౌడ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కార్యకర్తకు నివాళి**

ధరూరు, జూలై 3: మండలంలోని నెట్టెంపాడుకు చెందిన మాజీ ఉప సర్పంచ్ భర్త కుర్వ గోవిందు అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి పొగుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్ రామిరెడ్డితో కలిసి గోవిందు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం ప్రకటించారు. వ్యక్తిగతంగా ఎల్లప్పుడు అండగా ఉంటానని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. అలాగే అన్నివిధాలుగా సహకారం అందించాలని ఆలయ కమిటీ చైర్మన్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బషీర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ దీక్షను విజయవంతం చేద్దాం

అయిజ, జూలై 3: ఎస్సీ వర్గీకరణ సాధనకు చేపట్టిన వంగపల్లి శ్రీనివాస్ దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు కోరారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈనెల 7న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో నిర్వహించనున్న దీక్ష పోస్టర్లను జిల్లా గౌరవ అధ్యక్షుడు హుస్సేన్ మాదిగ విడుదల చేశారు. దీక్షకు మండలంలోని ఎమ్మార్పీఎస్ టీఎస్ మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రవి, చిన్నన్న, షెడ్రెక్, రాజారత్నం, షేక్షావలి, నరేశ్, చిన్నతి మ్ములు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

అయిజ, జూలై 3: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ సీఐ రాజు తెలిపారు. బుధవారం పట్టణంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తకొత్త మార్గాల్లో జరుగుతున్న నేరాలపై ప్రతిఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏదైనా ఉంటే స్థానిక పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేస్తే తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్ భాస్కర్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

కొత్తకోట, జూలై 3: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్ రూ.6వేలు హామీ, ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని ఈనెల 5వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా కన్వీనర్ భీమా ప్రభాకర్‌శెట్టి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈ ధర్నాను నిర్వహిస్తున్నామని, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. దివ్యాంగులకు రూ. 4వేల నుంచి రూ.6వేలకు పెంచాలని, ఒంటరి మహిళలకు రూ. 2వేల నుంచి రూ. 4వేలకు పెంచాలని, ఇతర అన్ని పింఛన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు జిల్లాలోని దివ్యాంగులు, పింఛన్‌దారులు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా మెకానిక్ డే

వనపర్తి టౌన్, జూలై 3: ప్రపంచ మెకానిక్ డే ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సృష్టికర్త చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పటాకులు కాల్చి వేడుకలను నిర్వహించుకున్నారు. అంతకుముందు అసోసియేషన్ కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. అనంతరం మెకానిక్స్ సెలవు దినంగా పాటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, రవిసాగర్, కోశాధికారి రాముడు, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## వేతనాల పెంపునకు ముట్టడి

వనపర్తి, జూలై 3 : వేతనాల పెంపు కోసం హైదరాబాద్‌లోని డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ కార్యాలయాలను బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కార్మికులు ముట్టడి చేసినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ తెలిపారు. ఏజెన్సీస్ కాంట్రాక్టర్లు జీవో నెంబర్ 60ని తుంగలో తొక్కి దవాఖానలోని కార్మికుల శ్రమ వేతనాలను దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి రోగులకు సేవ లందిస్తున్నారని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పనికి సమాన వేతనాలు అమలు చేయాలని ,పండుగలు, జాతీయ అర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేయకుంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిధిలో పలు ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు గంధం శ్రీను, నర్సింహ, రాజేశ్, కుమార్, వరుణ్, మోహన్‌బాబు, సత్తార్, మునేందర్, దయాకర్, కళావతమ్మ, కవిత, రాణి, లక్ష్మమ్మ, పార్వతమ్మ, మన్నెమ్మ, సుజాత, సంతోషమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని డీఎంఈ, టీవీవీపీ కార్యాలయాలను ముట్టడి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

# అర్హులైన రైతులకు రుణాలు అందజేయాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జూలై 3 : అర్హులైన రైతులు, ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలను అందజేయాలని కలెక్టర్ సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో డీసీసీ, డీఎల్‌ఆర్సీ జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్ధేశించిన లక్ష్యం మేరకు బ్యాంకులు పంట అనుబంధ రుణాలు, చిన్న మధ్యతరహా, విద్య, గృహ రుణాల తోపాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన వారికి మంజూరు చేయాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయ సంఘాల బ్యాంకు లింకేజీ లక్ష్యం రూ.170కోట్లుకాగా, రూ.216కోట్ల రుణాలు అందజేసి 127శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిచినందుకు కలెక్టర్ బ్యాంకర్లు, డీఆర్‌డీవో అధికారులను అభినందించారు. గత వార్షిక సంవత్సరంలో పంట రుణాలు, ప్రాధాన్యత రంగాలు, విద్యారంగాల్లో ఆశించినంతగా రుణాలు అందజేయలే కపోయారన్నారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక రూ.5251.08కోట్ల లక్ష్యం కలిగిన పుస్తకాన్ని జెడ్పీచైర్‌పర్సన్ సరితతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.4675.42 కోట్లు లక్ష్యం కేటాయించగా రూ.270 3.46 రుణాలు అందజేసి 57.82 శాతం మాత్రమే లక్ష్యం సాధించినట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీచైర్‌పర్సన్ సరిత, అధికారులు నర్సింగరావు, అయ్యపురెడ్డి, మనోహర్‌రెడ్డి, పృథ్వి పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ చేస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావాలి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

ఖిల్లాఘణపురం, జూలై 3 : ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. మండలంలోని కర్నెతండాలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీని ఆయన నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీహెచ్‌సీలో మెరుగైన వైద్యం అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని, రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. త్వరలోనే పీహెచ్‌సీలో సామగ్రిని సిద్ధం చేసి మెరుగైన వైద్యం అందేలా చూస్తామన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సామ్యానాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న చిన్నారెడ్డి

## సమాజ శ్రేయస్సుకే నూతన చట్టాలు

- జెడ్పీ సీఈవో యాదయ్య

వనపర్తి, జూలై 3 : కేంద్ర ప్రభుత్వం సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మూడు నూతన క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చిందని జెడ్పీ సీఈవో యాదయ్య తెలిపారు.బుధవారం జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళాసాధికారత బృందం ఆధ్వర్యంలో నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీసీఈవో మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా మూడు క్రిమినల్ చట్టాలను కేంద్రం రూపొందించిందని తెలిపారు. న్యాయ నిపుణులు, మేధావులు, విద్యావంతులు, యువత వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం న్యాయవాదుల సంఘం, సఖి కేంద్ర లీగల్ కౌన్సిల్ సభ్యులు నూతనంగా రూపుదిద్దుకుంటున్న చట్టాలపై వివరించారు. మహిళలను కాపాడుతామని, చట్టాలను ఉపయోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్‌రెడ్డి, మహిళా సాధికారత బృందం ప్రతినిధులు శ్రీవాణి, సలోని సుమ, న్యాయవాది కృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది సునీత, భానుప్రసాద్, లక్ష్మారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

# అభిప్రాయ సేకరణను ప్రభుత్వానికి నివేదిస్తాం

పాన్‌గల్, జూలై 3: రైతు భరోసా పథకం అమలుకు రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిస్తామని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయేతర భూములు, కొండలు, గుట్టలు, ప్లాట్లకు రైతుబంధు జమ చేశారనే ఆరోపణల దృష్ట్యా రైతుల నుంచి అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల అభిప్రాయాల మేరకు రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం శ్రీకారం చూడుతుందని తెలిపారు. అనంతరం రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా అందజేయాలని, సాగు చేయని రైతులకు రైతు భరోసా అందజేస్తే ఉపయోగంలేదని, 10 ఎకరాల వరకు రైతు భరోసా అందజేయాలని పలు సూచనలు, సలహాలను ఒక్కొక్క రైతు తమతమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో ఏవో సాజిద్ రెహమాన్, విండో సీఈవో భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బాలయ్య, డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, బీరయ్య, ప్రసాద్‌గౌడ్, బాలరాజు, వాల్యానాయక్, వ్యవసాయ విస్తరణాధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి

## హత్యాయత్నం: కేసు నమోదు

రాజోలి, జూలై 3: మండలంలోని మాన్‌దొడ్డిలో ఉప్పరి మోహన్‌పై దాడి చేసిన తిమ్మప్పపై ఎస్సై జగదీశ్ హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఉప్పరి తిమ్మప్ప తన భార్యను అనుమానిస్తున్నాడంటూ తన కూతూరు వెంకటేశ్వరి బాబాయ్ వరుస అయిన ఉప్పరి మోహన్‌కు సమాచారం ఇచ్చింది. దీంతో స్థానిక గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహిస్తుండగా తిమ్మప్ప నాకే పంచాయితీ చెబుతావా అంటూ మోహన్‌పై కొడవలితో దాడి చేయగా.. మోహన్ చేయి అడ్డు పెట్టడంతో చేతికి బలమైన గాయమైంది. మోహన్ ఫిర్యాదు మేరకు తిమ్మప్పపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## హ్యాండ్లూమ్ డైరెక్టర్‌ను కలిసిన ఆప్కో మాజీ డైరెక్టర్

ఆప్కో మాజీ డైరెక్టర్‌తో నాయకులు

గట్టు, జూలై 3 : కొత్తగా నియమితులైన తెలంగాణ హ్యాండ్లూమ్ డైరెక్టర్ శైలజారామయ్యను ఆప్కో మాజీ డైరెక్టర్ దామ వీరన్న హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో బుధవారం కలిశారు. చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ విధానాన్ని కొనసాగించాలని, చేనేత సంఘాల్లో నిల్వ ఉన్న స్టాక్‌ను వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. దీనిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు దామ వీరన్న తెలిపారు. కార్యక్రమంలో చేనేత సంఘం గట్టు సొసైటీ సెక్రటరీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యాంకు వరద

అయిజ, జూలై 3: కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు వరద కొనసాగుతున్నది. శివమొగ్గ జిల్లాలో కురుస్తున్న వానలకు తుంగ జలాశయం నుంచి దిగువన ఉన్న తుంగభద్ర డ్యాంకు వరద చేరుతున్నది. బుధవారం డ్యాంలోకి 10.630 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో296 క్యూసెక్కులు నమోదైంది. డ్యాం 105.855 గరిష్ట నీటి నిల్వ సామర్థ్యానికిగానూ ప్రస్తుతం8.782 టీఎంసీలత నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికిగానూ ప్రస్తుతం 1587.11 అడుగుల, నీటిమట్టం ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అలంపూర్, జూలై 3: పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన రామేశ్వరి ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబానికి కాలనీకి చెందిన ఆదర్శ సేవా సమితి సభ్యులు రూ.10వేల ఆర్థిక సాయం, రెండు బస్తాల బియ్యం అందజేశారు. అదేవిధంగా పట్టణంలో పక్షవాతంలో బాధపడుతున్న డ్రైవర్ స్వాములు కుటుంబానికి కూడా ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటున్న ఆదర్శ సేవా సమితి సభ్యులను పట్టణ ప్రజలు అభినందించారు.

## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న వీహెచ్‌పీ నేతలు

వనపర్తి టౌన్, జూలై 3 : పార్లమెంట్‌లో హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నాయకుడు అరుణ్‌గౌడ్ మాట్లాడుతూ హిందు మతం సనాతన ధర్మం అని శాంతి మార్గాన్ని అనుసరిస్తున్న హిందు మనోభావాలను దెబ్బ తీసేవిధంగా రాహుల్ గాంధీ మాట్లాడడం సరియైనది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానం వెల్లడైందని ఆ పార్టీకి ఓట్లు వేసే కాంగ్రెస్ నేతలు ఆలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నేతలు పాల్గొన్నారు.

## అన్నపై తమ్ముడు గొడ్డలితో దాడి

గోపాల్‌పేట, జూలై 3 : అన్నపై తమ్ముడు గొడ్డలితో దాడి చేసిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన తూడుకుర్తి కుర్మయ్య,అతడి తమ్ముడు కృష్ణయ్య మధ్య కొంత కాలంగా భూ తగాదాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా కుర్మయ్య మంగళవారం రాత్రి మద్యం తాగేందుకు వైన్స్ షాపు వద్దకు వెళ్లాడు. ఇది అదునుగా భావించిన కృష్ణయ్య గొడ్డలితో వైన్స్ షాపు వద్దకు వచ్చి కుర్మయ్యపై దాడిచేసి పారిపోయాడు. దాడిలో కుర్మయ్య తీవ్రంగా గాయపడగా స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని చికిత్స కోసం వనపర్తి దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి కుమారుడు ఈశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందుతుడిని గుర్తించినట్లు ఎస్సై తెలిపాడు.

## సురక్షిత వాతావరణంలో పెరగాలి

కేటీదొడ్డి, జూలై 3 : బాలలందరూ సురక్షిత వాతావరణంలో పెరిగేలా తల్లిదండ్రులు, సంరక్షకులు చూసుకోవాలని బాలల సంక్షేమ సమితి సభ్యురాలు జయభారతి సూచించారు. మండలంలోని చింతలకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అని అని, చిన్న వయస్సు నుంచి లక్ష్యం పెట్టుకొని చదువుకోవాలన్నారు. ఆడపిల్లలతో సోదరాభావంతో మెలగాలని సూచించారు.కార్